భారత ప్రభుత్వము
శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ
( శాసన నిర్మాణ విభాగము )

©

# హిందూ ఆస్తి వ్యయన చట్టము, 1916

(1916 లోని 15వ చట్టము)

[ 1 ఫిబ్రవరి, 1991 న ఉన్నట్లుగా ]

# The Hindu Disposition of Property Act, 1916

(Act No. 15 of 1916)

*(As on the 1st February, 1991)*

భారత ప్రభుత్వము తరఫున ఆంధ్రప్రదేశ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనర్ గారిచే ప్రభుత్వ కేంద్ర ముద్రణాలయమున,
హైదరాబాదునందు ముద్రించి ప్రచురించబడినది
1991

మూల్యము : రూ. 2.50

CA—24

# అవతారిక

ఈ ముద్రణలో 1 ఫిబ్రవరి, 1991న ఉన్నట్లు హిందూ డిస్పొజిషన్ ఆఫ్ ప్రాపర్టీ యాక్టు, 1916 (1916 లోని 15వ చట్టము) యొక్క ప్రాధికృత తెలుగు పాఠము కలదు. ఈ పాఠమును 1991 ఫిబ్రవరి 19వ తేదీగల భారత రాజపత్రము అసాధారణ భాగము XVI, అనుభాగము 1, సంఖ్య 1 సంపుటము 6లో 50వ పుటలో ప్రచురించడమైనది.

ఈ తెలుగు పాఠము రాష్ట్రపతి ప్రాధికారము ననుసరించి ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రచురించడమైనది. అట్లు ప్రచురించిన మీదట, ఈ అనువాదము ఆ చట్టమునకు ప్రాధికృత తెలుగు పాఠమైనది.

న్యూఢిల్లీ,

తేదీ: 25 ఫిబ్రవరి, 1991.

**కె. ఎల్. మోహన్ పూరియ,**

అదనపు కార్యదర్శి, భారత ప్రభుత్వము.

# PREFACE

This edition of the Hindu Disposition of Property Act, 1916 (Act 15 of 1916) as on **1st Febrauary, 1991** contains the authoritative text of that Act in Telugu which was published in the Gazette of India, Extraordinary Part-XVI, Section 1, No. 1 Vol. 6, dated 19th February, 1991 on page 50.

This Telugu text was published under the authority of the President under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973, and on such publication it became the authoritative text of that Act in Telugu.

NEW DELHI,
Dated : 25th February, 1991.

**K. L. MOHAN PURIA,**
*Additional Secretary to the Government of India.*

# హిందూ ఆస్తి వ్యయన చట్టము, 1916

పరిచ్ఛేద క్రమము పుట


| | | |
|---|---|---|
| 1. | సంగ్రహనామము, విస్తరణము | 1 |
| 2. | అనుత్పన్నులైన వ్యక్తుల మేలుకొరకు చేయు వ్యయనము | 1 |
| 3. | పరిమితులు, షరతులు | 1 |
| 4. | రద్దుచేయబడినది | 1 |
| 5. | భోజా సమాజమువారికి ఈ చట్టము యొక్క వర్తింపు | 1 |

# హిందూ ఆస్తి వ్యయన చట్టము, 1916

## (1916లోని 15వ చట్టము)

(28వ సెప్టెంబరు, 1916)

ఆస్తి వ్యయనము చేయు తేదీన అనుత్పన్నులైన వ్యక్తుల మేలు కొరకు ఆస్తిని వ్యయనము చేయుటకు హిందువులకు గల అధికారమును గూర్చి అమలునందున్న కొన్ని నిరర్హతలను తొలగించుటకైన చట్టము.

ఆస్తి వ్యయనము చేయు తేదీన అనుత్పన్నులైన వ్యక్తుల మేలు కొరకు ఆస్తిని వ్యయనము చేయుటకు హిందువులకు గల అధికారమును గూర్చి అమలు నందున్న కొన్ని నిరర్హతలను తొలగించుట ఉపయుక్తమైనందున ఇందుమూలముగా ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:—

1. (1) ఈ చట్టమును హిందూ ఆస్తి వ్యయన చట్టము, 1916, అని పేర్కొనవచ్చును. *సంక్షిప్త నామము విస్తరణము.*

(2) ఇది జమ్మూ—కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారత దేశమునకు విస్తరించును.

2. ఈ చట్టమునందు నిర్దిష్టమైన పరిమితులకును నిబంధనలకును లోబడి సజీవ వ్యక్తుల మధ్య జరిగిన బదలాయింపుద్వారానైనను, వీలునామాద్వారానైనను, ఒక హిందూ వ్యక్తి చేసిన ఆస్తి వ్యయనము ఏ వ్యక్తి మేలు కొరకు వ్యయనము చేయబడెనో ఆ వ్యక్తి ఆ ఆస్తి వ్యయనము జరిగిన తేదీన అనుత్పన్నుడను కారణమున మాత్రమే చెల్లుబడి లేనిదికాదు. *అనుత్పన్నులైన వ్యక్తుల మేలు కొరకు చేయు వ్యయనము.*

3. 2వ పరిచ్ఛేదములో నిర్దేశింపబడిన పరిమితులు, నిబంధనలు ఈ క్రిందివై యుండును, అవేవనగా :— *పరిమితులు, షరతులు.*

(ఏ) సజీవ వ్యక్తుల మధ్య బదలాయింపుద్వారా చేయబడిన ఆస్తి వ్యయనముల విషయమున ఆస్తి బదలాయింపు చట్టము, 1882 (1882 లోని 4వ చట్టము) యొక్క 2వ అధ్యాయములో నున్నవి, మరియు.

(బీ) వీలునామాద్వారా చేయబడిన ఆస్తి వ్యయనముల విషయమున భారత ఉత్తరాధికార చట్టము, 1925 (1925 లోని 33వ చట్టము) యొక్క 113, 114, 115 మరియు 116 పరిచ్ఛేదములలో నున్నవి.

4. (రద్దు చేయబడినది).

5. ఒక రాజ్యము నందలి లేక అందు ఏదేని భాగమునందలి ఖోజా సమాజమువారు ఈ చట్టపు నిబంధనలను తమ సమాజమునకు విస్తరింపజేయవలెనని కోరుచున్నట్లు ఆ రాజ్య ప్రభుత్వము అభిప్రాయపడిన యెడల రాజపత్రము నందు అధిసూచన ద్వారా "హిందువులు" లేక "హిందూ" అను పదమునకుబదులు ఆ పదములు వచ్చుచోట సందర్భానుసారముగ, "ఖోజాలు" లేక "ఖోజా" అను పదమును ఉంచి అధిసూచనలో నిర్దిష్టపరచబడిన ప్రాంతములో, ఆ సమాజమువారికి ఈ చట్టపు నిబంధనలు వర్తించవలెనని ప్రఖ్యానించవచ్చును, అటుపై ఈ చట్టము తదనుసారముగా ప్రభావము కలిగియుండును. *ఖోజా సమాజమువారికి ఈ చట్టము యొక్క వర్తింపు.*

# తప్పొప్పుల పట్టిక

# హిందూ ఆస్తి వ్యయన చట్టము, 1916

| క్రమసంఖ్య. | పరిచ్ఛేదము | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 1. | శీర్షిక తరువాత తేదీ. | | ( 28వ సెప్టెంబరు, 1916 ) | ( 28 సెప్టెంబరు, 1916 ) |
| 2. | 2 | 2 | బదలాయింపు ద్వారా | అంతరణ ద్వారా |
| 3. | 3 ( ఎ ) | 1 | బదలాయింపుద్వారా | అంతరణ ద్వారా |
| 4. | ,, | 1 | ఆస్తి బదలాయింపు | ఆస్తి అంతరణ |